## ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు



**ఉలవపాడు, జూన్ 18, ప్రభాతవార్త :** సహజంగా వేసవి రాగానే కూరగాయాల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాల ధరలు నామమాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. ఉల్లిపాయల నుంచి కూరగాయాల వరకు అన్ని ధరలు పెరగడంతో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారైంది. కూరగాయాలు, ఉల్లిపాయలు కొనలేని ధరలు ఏం కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు కూరగాయాలను, ఉల్లిపాయలను కొనాలంటే లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయాల ధరలు కిలో రూ.80వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధిలోనే ఉల్లిపాయలు, టమాట సహా అన్ని కూరగాయాల ధరలు 60శాతం వరకు పెరిగాయి. డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది. మే నెల మూడో వారంలో 20 రూపాయలు పలికిన ఉల్లిపాయల ధరలు కిలో ప్రస్తుతం రూ.50ల వరకు చేరింది. టమాట ధర కూడా ప్రస్తుతం కిలో రూ.70లకు పైనే పలుకుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకాయలతో పాటు ఆకుకూరల ధరలు కూడా అమాంతం పెరిగాయి. అయితే ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్న పరిస్థితి ఉంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవాల్సి రావడం కారణంగా కూరగాయాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో భాగా పెరిగిన కూరగాయల ధరలు, ఉల్లిపాయల ధరలు కూరగాయాలు కొనాలంటే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ప్రస్తుతం నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, కూరగాయాల పైన కూడా పడుతున్న ధరాఘాతం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం కొండెక్కి కూర్చున్న కూరగాయాలు, ఉల్లిపాయల ధరలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం సామాన్యుల నుండి వ్యక్తమవుతుంది.

## శ్రీరామదూత ఆశ్రమంలో వైద్యశిబిరం



**గుడ్లూరు, జూన్ 18, ప్రభాతవార్త :** స్థానిక 16వ నెంబరు జాతీయ రహదారి పక్కన ఉన్న రామదూత స్వామి ఆశ్రమంలో ఆయన షష్టిపూర్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈపూరి సత్యనారాయణ ఆచార్యులు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నగరోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు నందు 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 80 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు బెల్లంకొండ హనుమంతరావు చౌదరి, శ్రీనివాసులు 350 మందికి వస్త్రదానం చేశారు. వారు మాట్లాడుతూ ఆశ్రమం తరుపున పేద విద్యార్థులకు ఉచిత విద్య, హాస్టల్ వసతి కల్పిస్తూ అనేక మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని అలాగే మున్ముందు రోజుల్లో ఆశ్రమం తరపున మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో ప్రతి వారం స్పెషలిస్టు డాక్టర్లచే వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నారాయణ హాస్పిటల్ ఏజీఎం శేఖర్‌రెడ్డి, డాక్టర్లు స్వాతి, మాధురి, గుడ్లూరు మాజీ ఎంపీపీ పొట్టేళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోత

**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – వైద్యం :** 33/11 వైఎంసిఏ సబ్ స్టేషన్ నందు 11 కెవి కాంప్లెక్స్ రోడ్ ఫీడర్ నందు ఏబి స్విచ్ ఏర్పాటు కారణంగా సోమశేఖర్ పురం, పొగతోట, బృందావనం, కాంప్లెక్స్ రోడ్డు తదితర ప్రాంతాలలో బుధవారం ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని నెల్లూరు టౌన్ డివిజన్ అపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రభుత్వ టీచర్ ఇంట్లో చోరి

### ఇంటి తాళం పగలగొట్టి రెండు సవర్ల బంగారు నగలు చోరి

### పొదలకూరులోని శ్రీనివాసపురం వీధిలో ఘటన

**పొదలకూరు, జూన్ 18, ప్రభాతవార్త :** ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి దుండగులు బంగారం నగదు దోచుకెళ్లిన ఘటన పొదలకూరులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని శ్రీనివాసపురం వీధిలో దొరబాబు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లో దుండగులు చోరికి పాల్పడి రెండు సార్లు బంగారు నగలు దోచుకెళ్లారని అన్నారు. దొరబాబు తన కుటుంబ సభ్యులతో శుక్రవారం ఊటీకి వెళ్లి తిరిగి మంగళవారం ఇంటికి వచ్చి చూసుకునే సరికి ఇంటి తలుపు తాళం పగులగొట్టి ఉంది. చోరి జరిగిందని గ్రహించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకొని విచారణ చేపట్టారు. రెండు సవర్లు బంగారు నగలు చోరికి గురైందని గుర్తించారు. ఊరికి వెళ్లే ముందు బంగారు నగలను బంధువులకు ఇవ్వడంతో దొంగలకు పెద్దగా బంగారం దొరకలేదు. ఈ మేరకు పొదలకూరు సిఐ రాంబాబు, ఎస్ఐ రామకృష్ణాలు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచితంగా వ్యవసాయ సామాగ్రి పంపిణీ

**పొదలకూరు, జూన్ 18, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ద్వారా మండలంలోని ప్రభగిరిపట్నం, అమ్మవారిపాలెం గ్రామాల్లోని ఎస్సి, ఎస్టి, పేదరైతుల ప్రయోజనార్థం విత్తనాలు, నీటి డ్రమ్ములు, టార్పాన్ పట్టలు రూ. 10 వేల రూపాయిలు విలువచేసే వ్యవసాయ సామాగ్రిని సుమారు 30 కుటుంబాలకు వారికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాముడూరు రవీంద్రబాబు, బొమ్ము పెంచలయ్య, వడిదారి సరసయ్య, మాముడూరు సులోచన, కత్తి సుబ్బమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కిషోర్ దంపతులు

**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిల దంపతులు తిరుగులేని మెజారిటీ తో గెలిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దంపతులు మంగళవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న విపిఆర్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి, పూల బొక్కేలు అందజేసి వి జయాభినందనలు తెలిపారు. అనంతరం వేవిరెడ్డి దంపతులు మాట్లాడుతూ మా విజయానికి కృషి చేసిన మీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మా విజయానికి కృషి చేసిన మీకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటానని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేరుగా తమను కలవచ్చునని విపిఆర్ వాళ్లకి చెప్పారు.



## మోదీ లైవ్‌ని వీక్షించిన వేమారెడ్డి

**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త-వైద్యం :** ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి విధులను విడుదల చేస్తున్న నరేంద్ర మోడీ లైవ్ కార్యక్రమాన్ని మంగళవారం నెల్లూరు రూరల్ పరిధిలోని బివి నగర్ నందు గల కృషి విజ్ఞాన్ కేంద్ర కెవికె నందు రైతులతో, కృషి విజ్ఞాన్ కేంద్రం అధికారులతో కలిసి వీక్షించిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి, బిజేపి కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. హర్షవర్ధన్, తిరుపతి జిల్లా బిజేపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నాగినేని ప్రసాద్ చౌదరి, నెల్లూరు జిల్లా కిసాన్ సంఘ నాయకులు రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ సెంట్రల్‌లో మరోసారి మోడీ మూడో సారి ప్రధాని అయిన వెంటనే రైతులకు 17వ సారి 92 వేల మంది రైతులకు రూ.2000 చొప్పున 20000




కోట్ల రూపాయిలు జమ చేయడం హర్షించదగిన విషయమని, దేశానికి వెన్నుముఖ అయిన రైతులను ఆదుకోవడంలో మోడీ 3.0 అభివృద్ధికి మార్గమని, ఇంతకు ముందు రైతులు వేసిన పంటకు మందులు పిచికారి చేయాలి అంటే ఒక రోజుకు 2 లేక 3 ఎకరాలు మాత్రమే కొట్టగలిగేవారు అదే బిజేపి సర్కారు వచ్చిన తరువాత నుంచి డ్రోన్ సహాయంతో ఒక ఎకరాకు 20 నుండి 30 నిమిషాలలో పురుగు ముందులు పిచికారి చేసే విధంగా ఆధునీకరణ పద్ధతులు చేపట్టారని అందుకనే మోడీ 3.0కుభారత దేశ ప్రజలు ఓట్లు వేసి బిజేపి వస్తే దేశం అభివృద్ధి చేయాలని మరోమారు అవకాశం ఇచ్చారని అన్నారు

## ప్రజా ప్రతినిధులను కలిసిన ప్రధానోపాధ్యాయ సంఘ నాయకులు



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – వైద్యం :** ఆంధ్రప్రదేశ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ నాయకులు నూతనంగా ఎంపికైన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మంగళవారం వారి వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా కామన్ సర్వీస్ రూల్స్ ను పునరుద్ధరించాలని, పాఠశాల యొక్క డేటాను పొందుపరిచేందుకు ప్రతి పాఠశాలకి ఒక కంప్యూటర్ ఆపరేట ర్‌ను నియమించాలని, పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మలకు ప్రతినెల సక్రమంగా జీతాలు అందేలా చూడా లని అలాగే ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుండి తప్పించాలని కోరడం జరిగిందని సంఘ నేతలు తెలిపారు. అసోసియేషన్ బాధ్యులు నాయకులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యేని కలిసిన పొదలకూరు సిహెచ్‌సి వైద్య బృందం

**పొదలకూరు, జూన్ 18, ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివకృష్ణ, వైద్య సిబ్బంది మంగళవారం సోమిరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం సిహెచ్‌సిలో రోగులగు అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత స్థితిగతులను సోమిరెడ్డికి వివరించారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందుకు అవసరమైన అన్నింటిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని సోమిరెడ్డి వారికి సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నూరుల్లా పాల్గొన్నారు.



## వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దుత్తలూరు, జూన్18, ప్రభాతవార్త :** దుత్తలూరు మండం నర్రవాడ గ్రామంలో వెలిసిన నర్రవాడ వెంగమాంబ పేరంటాలు దేవస్థానం బ్రహ్మోత్స వాల సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధిగా నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధులుగా ఉదయగిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ హాజరైయ్యారు. ఈ సమీక్షా కార్యక్రమం ప్రధాన వ్యవస్థాపక దర్మకర్త తుమ్మల వెంకట సురేష్ బాబు, వ్యస్థాపక ధర్మకర్తలు పచ్చవ వెంకయ్య, పచ్చవ వెంకటేశ్వర్లు, మునలయ్య కార్యనిర్వహణ అధికారి వెట్టిగుంట ఉషశ్రీ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సి న బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా మంచినీరు వసతి, టాయిలెట్స్, ట్రాఫిక్ కంట్రోల్ చేయాలన్నారు. వైద్య అధికారులు అత్యవసర చికిత్స మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మీ దగ్గరలేని మందులు ముందుగా మాకు సమాచారం అందిస్తే మందులు సమకూరుస్తామన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి ఆలయానికి వచ్చే వారిని ఉపేక్షించవద్దని తెలిపారు. పోలీస్‌శాఖ వారిని భక్తుల పట్ల సున్నితంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పొన్నుబోయిన చంచలబాబు యాదవ్, మాజీ ఎంపీపీ కుర్తి రవీంద్రబాబు, బిజెపి మండల అధ్యక్షులు చుండి హరి గోపాల్‌రెడ్డి, జనసేనా నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టే వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా కార్యదర్శి బ్రహ్మరెడ్డి, కామేపల్లి వెంకటరత్నం, గూడా నర్సా రెడ్డి, లింగాల నాగిరెడ్డి, కాకర్ల వెంకట్, మాజీ జెడ్పిటిసి చీదర్ల మల్లికార్జున, ఎంపీటీసీ దయానందం, సర్పంచ్ ఈలారి నాగయ్య, అన్ని శాఖల అధికారులు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన పాదయాత్ర చేసిన అభిమానులు



**ఉలవపాడు, జూన్ 18, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు భారీ మెజార్టీతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి నారా చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ యువనాయకుడు అబ్బురి వేణు ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరరావు అభిమానులు మొక్కు తీర్చుకునేందుకు కందుకూరు అంకమ్మ తల్లి ఆలయం నుంచి తిరుమల వరకు చేసిన పాదయాత్ర పాదయాత్ర విజయవంతంగా ముగించుకొని ఎమ్మెల్యే నాగేశ్వరరావు మంగళవారం ఉదయం కలిసి స్వామివారి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభిమానులతో ఎనిమిది రోజులు పాటు 236 కిలోమీటర్లు మేర సాగిన పా దయాత్ర అనుభవాలను అడిగి తెలుసుకోవడంతో పాటు అందరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కందుకూరు నియోజకవర్గ యువ నాయకుడు అబ్బూరి వేణు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసిన వారిలో అబ్బూరి చందు, మధిర బ్రహ్మరూప్, పత్తిపాటి పవన్, వేములూరి సాయి, వేములూరి బ్రహ్మం, వెంకట్, రమణయ్య, సంపత్, శ్రీను, ప్రకాష్, వెంగబాబు, బాబి పలువురు పాల్గొన్నారు.

## పచ్చదనం ఆహ్లాదభరితాన్నిస్తుంది

**జలదంకి, జూన్18, ప్రభాతావార్త :** పరిసరాలు పచ్చని చెట్లమద్య కళ, కళలాడుతుంటే ప్రశాంతతోపాటు ఎంతో ఆహ్లాదభరితాన్నిస్తుందని శ్రీసాయి స్కూల్‌ఆఫ్ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ దశరధరామిరెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం జలదంకి మండలం జమ్మలపాళెం కళాశాల ఆవరణలో పచ్చదనంపై ప్రత్యేకడ్రైవ్ నిర్వహించారు. ప్రాంగణంలో విద్యార్థినులు పలురకాల మొక్కలను నాటారు. ఈసందర్భంగ ఆయన మాటాడుతు ప్రతి వక్కరు ఒక మొక్కను నాటితే అది పర్యావరణానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు అందరం కంకణబద్దులం కావాలని పిలుపునిచ్చారు. మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పచ్చదనం పరిశుభ్రతకు అదిక ప్రధాన్యమివ్వడమే కాకుం డా ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు. అందుకే అమ్మ ఒడిలో వెచ్చదనం ప్రకృతి మాత గుడిలో పచ్చదనమన్న నానుడి పుట్టిం దన్నారు. అదే క్రమంలో పరిశుభ్రతకు కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యకరమైన జీవనానికి కృషిచేయాలని తెలిపారు. ముఖ్యంగ విద్యాలయా లలో పచ్చదనం వెల్లివిరియాలని సూసించారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాలేపాటి త్వరగా కోలుకోవాలని అశ్వని పూజలు



**కావలి రూరల్, జూన్ 18 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియో జకవర్గ టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడు త్వరగా కోలుకో వాలని కావలి నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షురాలు కొల్లూరు అశ్వని స్థానిక ఒంగోలు బస్టాండ్ సమీపంలో వున్న అభయాంజ నేయస్వామి ఆలయంలో మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర అస్వస్థతకు గురై చెన్నై అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వని అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాలేపాటి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని కోరారు. గంగినేని వెంకట నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రామదూత షష్టిపూర్తి సందర్భంగా రక్తదాన శిబిరం




**కావలి రూరల్, జూన్ 18 ప్రభాతవార్త :** ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రామదూత స్వామి షష్టిపూర్తి సందర్భంగా మంగళవారం ఆయన భక్తుల ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం రామదూత ఆశ్రమంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో కావలి పట్టణానికి చెందిన పలువురు రక్తదానం చేశారు. 69 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని ఆశ్రమ చైర్మన్ బి.హనుమంతరావు, టి.శ్రీనివాసరావు, పి.మురళి. ఎస్.దేవా, కె.నాగేశ్వరరావు తదితరులు నిర్వహించారు. రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరినారపరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అజీజ్ మాతృమూర్తిని పరామర్శించిన బీద



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త - వైద్యం :** బక్రీద్ పండుగను పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లవమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ నివాసంలో జరిగిన వేడుకలకు హాజరైన బీద రవిచంద్ర ఇటీవల స్వల్ప అస్వస్థత గురై ఆసుపత్రిలో కోలుకుని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న అజీజ్ మాతృమూర్తి ఆరోగ్య పరిస్థితిని మంగళవారం నగరంలోని హరినాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో ఆమెని విచారించారు. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## డ్యాం రక్షణకు చర్యలు చేపట్టండి



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త - వైద్యం :** సోమశిల డ్యాం రక్షణకు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, బిజెపి సీనియర్ నాయకులు పేర్నాటి రంగారెడ్డిలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి నివాసంలో బిజెపి నాయకులు ఆయనకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం వరదలకు సోమశిల ముందు భాగంలో ఉన్న స్పిల్ వే ఆప్రాన్ రక్షణ గోడలు కాంక్రీట్ దిమ్మెలు, సోమేశ్వరాలయం గోడ దెబ్బ తినడం జరిగిందని ఆయనకి తెలియజేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వరద సహాయక నిధులకి రూ. 120 కోట్లు కేటాయించినా ఆ విధులను జగన్ సర్కార్ పక్క దోవపట్టించిందని రమేష్ ఆరోపించారు. సోమశిల జలాశయం పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన మీరు జోక్యం చేసుకుని, దెబ్బతిన్న పనులను పూర్తి చేయించాలని బిజెపి నేతలు విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో నరాల సుబ్బారెడ్డి, పాదర్తి కోటాంరెడ్డి, పి. దుష్యంత్‌రెడ్డి, ముని సురేష్, తమటం సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## ఎంపితో భేటీ అయిన వీపిఆర్

**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త - వైద్యం :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టా భిరామిరెడ్డి మంగళవారం కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి నివాసం లో, తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకి పట్టు కండువాని సత్కరించారు. అనంత రం వారిరువురు భేటీఅయి పలు అంశాలపై చర్చించుకున్నారు.



## నేడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొననున్న సోమిరెడ్డి శృతి రెడ్డి

**పొదలకూరు, జూన్ 18, ప్రభాతవార్త :** సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శృతి రెడ్డి ఈ నెల 19న బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు ఆర్యవైశ్య సంఘ సభ్యులు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి పొదలకూరు మెయిన్ రోడ్డు ఆర్అండ్‌బి అతిథి గృహం సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఆర్య వైశ్య సంఘం నాయకులు, పొదలకూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆర్యవైశ్య సంఘం కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, జూన్18ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆ కేంద్రాల పరిధిలోని తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో జ్యోతి అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రాథమిక పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న 1402 మంది చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ నాలుగు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటిరకుచ 1276 మంది చిన్నారులను చేర్చుకోవడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా బలవర్ధకమైన పౌష్టికాహారం అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## తమ చేత బలవంతంగా రాజీనామా చేయించారు
### వలంటీర్ల వినతి



**కోవూరు, జూన్18ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం-2లో పనిచేస్తున్న వలంటీర్లను ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా.. వైసీపీ నాయకులు తమ చేత బలవంతంగా రాజీనామా చేయించారని , మా ఉద్యోగాలు మాకు ఇవ్వాలని కోరుతూ ఆ సచివాలయ పరిధిలోని 10 మంది వలంటీర్లు మంగళవారం ఎంపీడీవో శ్రీరామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ తాము ఇష్టపూర్వకంగా రాజీనామా చేయలేదని, తమ చేత బలవంతంగా రాజీనామా చేయించారని, దీనిని దృష్టిలో పెట్టుకుని మా ఉద్యోగులు మాకు ఇప్పించాలని ఈ సందర్భంగా వారు ఎంపీడీవోను కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు డి. చంద్రప్రియ, ఆర్. ప్రియాంక, ఎస్‌కే నస్రీన్, ఎన్. మహేష్, జి. మనీషా, కె. మాధవి, టి. శ్రీహరి, కె. మౌనిక, హసీనా, నానిలు ఉన్నారు.

## సివిల్ సప్లయిస్ మంత్రిని అభినందించిన పెట్రోలియం ట్రేడర్స్ నేతలు



**కోవూరు, జూన్18ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి వర్గంలో సివిల్ శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాదెండ్ల మనోహర్‌ను తెనాలిలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర పెట్రోలియం ట్రేడర్స్ అధనయక్ష, ప్రధాన కార్యదర్శులు రావి గోపాలకృష్ణ, పేరం రవికుమార్‌లు కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభిపందించారు. మంత్రితో పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు ఉన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



**కోవూరు, జూన్18ప్రభాతవార్త :** కోవూరు పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న సంక్షేమ అధికారులు వారి వారి వసతి గృహాల్లో కొత్తగా చేరే వారి అడ్మిషన్లు ఇచ్చిన లక్ష్యాల ప్రకారం పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు ఏఎస్‌డబ్ల్యూ తిరుపతి అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో మంగళవారం ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని మూడు మండలాలకు సంబంధించిన సంక్షేమాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్షేమ వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థికి ప్రభుత్వం రూపొందించిన మెనూను అందించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ట్యూటర్లను కూడా ఏర్పాటు చేసుకుని రానున్న విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధనే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వసతి గృహాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో సంక్షేమాధికారులు జి. వెంకట్రావ్, బి. వెంకటయ్య, సీహెచ్ నాగరాజు, ఆర్. పద్మ, పి. మహేశ్వరి, ఎంవీ నాగలక్ష్మి, బి. అనిత, సుప్రజ, ఎంకే. జ్యోతి రాణి, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్, తదితరులు ఉన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల



**కోవూరు, జూన్18ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో మంగళవారం 17వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదలకు సంబంధించి ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని ఎన్డీఏ కూటమి నేతలు, రైతులు స్వయంగా వీక్షించారు. ఈ సందర్భంగా కోవూరు వ్యవసాయ సంచాలకులు సుజాత మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన 13363 మంది రైతులకు గానూ ఈకేవైసీ చేయించుకున్న 13209 రైతులకు 2,64,18000 వారి వారి ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోవూరు మండలానికి సంబంధించి 3282000, కొడవలూరు మండలానికి సంబంధించి 5604000, విడవలూరు సంబంధించి 5438000, బుచ్చి మండలానికి చెందిన 5490000, సంగం మండలానికి సంబంధించి 6604000 రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి నేతలు మల్లారెడ్డి, నాగేశ్వరరావు, సుబ్బారావు, రఘురామ్, నగేష్, వీఏఏలు మెహరున్నిసా, రాజశేఖర్, రైతులు ఉన్నారు.


### వేగూరు గ్రామ పంచాయితి కార్యాలయము

ఆర్.ఓ.సి.నెం.01/2024 **టెండరు ప్రకటన** తేది: 18-06-2024

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం, వేగూరు గ్రామ పంచాయితీ 2024-2025 సం॥నకు ఈ క్రింది షెడ్యూల్లో తెలిపిన కార్మికులను సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లులో పాల్గొనదలచిన వారు తేది 24-06-24 సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూల్లో చూపిన ధరావత్తు చెల్లించి, టెండర్ల దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరాలు కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

| వ.నెం | టెండర్ వివరములు | టెండర్ ధరావత్తు |
|---|---|---|
| | (తేది 01.04.2024 నుండి 31.03.2025 వరకు పనిచేయుటకు) | |
| 1 | స్వీపర్ - కం - డ్రైవర్ -1 | |
| 2 | స్వీపర్ -కం - మేస్త్రి -1 | |
| 3 | పంపు ఆపరేటర్లు -6 | 1000-00 |

సం/- అశోక్ కుమార్, పంచాయితీ కార్యదర్శి, వేగూరు గ్రామ పంచాయితీ, కోవూరు మండలం.


## కావలి రియల్ ఎస్టేట్ ఆక్రమించుకున్న భూములన్నింటిపై సమగ్ర విచారణ చేపట్టాలి
### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి డిమాండ్



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త :** కావలి రియల్ ఎస్టేట్ నిర్వాహకులు ఆక్రమించుకున్న భూములన్నింటిపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. మంగళవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో కావలి డివిజన్‌లో వైసిపి నేతలు కొన్ని వందల ఎకరాల భూముల్ని కబ్జా చేశారన్నారు. ఆ భూములలో గ్రావెల్ తవ్వి అక్రమంగా అమ్ముకోవడం జరిగిందన్నారు. రైల్వే మూడవ లైన్‌కు కూడా గ్రావెల్‌ని భారీగా తోలి కోట్లు గడించారన్నారు. రుద్రకోట వద్ద 515 సర్వే నెంబరులో 700 ఎకరాలలో గ్రావెల్‌ను తవ్వుకుని పాతూరుకు చెందిన మహేంద్ర, కేశవులనాయుడు, అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అమ్ముకున్నారన్నారు. పేదల భూములు,డిఫామ్ పట్టా భూములు, సిజెఎఫ్ఎస్ భూములు, కాలువలు, గుంటలు మొత్తం ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ అయ్యే ఒక్క నెంబరు మీద వందలాది ఎకరాలు రిజిస్ట్రేషన్ చేశారన్నారు. దానికి కావలి సబ్ రిజిస్ట్రార్ కూడా బాధ్యుడేనన్నారు. కావలి తుమ్మలపెంటకు వెళ్లే దారిలో దళితులు, యానాదులకు సంబంధించిన భూములను కూడా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారన్నారు. తిప్ప దగ్గర 150 ఎకరాలలో గ్రావెల్ తవ్వి అందులో పాఠశాలకు సంబంధించిన స్థలంలో కూడా గ్రావెల్‌ను అమ్ముకున్నారన్నారు. ఇప్పుడు కూడా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేరిట నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల రోజు కూడా గ్రావెల్‌ని తవ్వారన్నారు. ఆమలూరులో 400 ఎకరాల దళితుల భూములలో గ్రావెల్‌ను తవ్వి అమ్ముకున్నారన్నారు. వాటిలో రాజుపాళెంకు చెందిన ఒక వైసిపి ఎస్సీ నాయకుడు కోట్ల రూపాయలు గడించారన్నారు. ఈవిధంగా కావలి డివిజన్ మొత్తం భూములలో గ్రావెల్‌ను భారీగా అమ్ముకున్నారన్నారు. వందల ఎకరాల భూములు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. కెకెగుంటలో 776 సర్వే నెంబరులో వంద ఎకరాలలో గ్రావెల్‌ను మాజీ సర్పంచ్ తవ్వుకొని కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. సమగ్ర న్యాయ విచారణ జరిపి గుంట పోరంబోకు, కాలువలు, సిజెఎఫ్ఎస్ భూములు ఎంత వుందో తేల్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి వెంకట రత్నం, నూనె శీనయ్య, టి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్18ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## బిట్రగుంటలో రైల్వే వనరులను కాపాడండి



**బిట్రగుంట, జూన్ 18 ప్రభాతవార్త :** బిట్రగుంటలో వున్న రైల్వే వనరులను కాపాడాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ బాధ్యులు కోరారు. బిట్రగుంటకు విచ్చేసిన మజ్దూర్ యూనియన్ ఆలిండియా జనరల్ సెక్రటరీ సి.హెచ్.శంకరరావును బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రతినిధి షేక్ నూరుద్దీన్, తదితరులు మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ బాధ్యులు మాట్లాడారు. ఇటీవల బిట్రగుంటలో రైల్వే రిజర్వేషన్ సదుపాయాన్ని తొలగించారని తెలిపారు. ఇక్కడ వున్న రైల్వే వనరులను రైల్వే ఉన్నతాధికారులు ఒక్కోటిగా కావలి, నెల్లూరు వంటి ప్రాంతాలకు తరలించడం బాధాకరమన్నారు. బిట్రగుంటలో రైల్వే పరంగా అభివృద్ధి చేసి తొలగించిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ని మరలా ఏర్పాటు చేయాలన్నారు. కరోనా ముందు బిట్రగుంటలో నిలిచే రైళ్ళతో పాటు ఇంటర్‌సిటీ, జనశతాబ్ది వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నాయకులు బత్తుల రవిచంద్ర, రాజారత్నం, మునుస్వామి, వేణుగోపాల్, భాగ్యరాజ్, వాకర్స్ అసోసియేషన్ నాయకులు నూకసాని శ్రీనివాసులు, కుందుర్తి శ్రీనివాసులు, స్వర్ణరాజు, జహీర్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడుకు తీవ్ర అస్వస్థత



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఎక్కువగా ఆలోచించి టెన్షన్ కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న మాలేపాటిని చెన్నైలోని అపోలో వైద్యశాలకు హుటాహుటిన తరలించారు. మాలేపాటి అత్యవసర విభాగం నుండి ఐసియులోకి తరలించి వైద్యులు వైద్యం అందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకొని రావాలని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు.

## శ్రీనివాసులు రెడ్డిని సన్మానించిన కోటంరెడ్డి సోదరులు



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనని శాలువాతో ఘనంగా సత్కరించారు. కాసేపు కార్యాలయంలో పలు అంశాలపై వారు చర్చించుకున్నారు.

## మంత్రిని కలిసిన మాగుంట



**నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆనం రామనారాయణ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం వారిరువురు పలు అంశాలపై చర్చించుకున్నారు.

## ఆనంని సన్మానించిన జిల్లా అర్చక సమాఖ్య సభ్యులు




**నెల్లూరు. జిల్లా 18, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేషన్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని జిల్లా అర్చక సమాఖ్య సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అర్చకులు ఎదుర్కొటున్న సమస్యలను ఆయనకు వివరించారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. అనంతరం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ అర్చకులు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షుడు ప్రసాదాచార్యులు, కార్యదర్శి శేషాచార్యులు, ఉప కార్యదర్శి గుడ్లూరు ఫణి కుమార్ శర్మ, సభ్యులు శ్రీశైలం శ్రీధర్ వారితో పాటు అంచారు శ్రీనివాస నాయుడు తదితరులు ఉన్నారు.

## ఇసుక, గ్రావెల్ అక్రమాలపై చర్యలు చేపట్టండి



**నెల్లూరు. జూన్ 18, ప్రభాతవార్త :** సహజ వనరులను కొల్లగొట్టే గ్రావెల్, శాండ్ మాఫియాల ఆగడాలను అడ్డుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో వున్న విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట బుచ్చిరెడ్డి పాలెం మండలాలకు చెందిన తహశీల్దార్‌తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్‌లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు రూపొందించే వరకు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలింపు నిలిపివేయాలన్నారు. శాండ్ మాఫియా కదలికల పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అక్రమ మైనింగ్, అడ్డగోలు రియల్ ఎస్టేట్ అనుమతులపై అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అవకతవకలు అవినీతి జరిగినట్లు తన దృష్టికి వస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో ఏ పార్టీ నేతలున్నా ఉపేక్షించవద్దని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, రెవెన్యూ అధికారులకు సూచించారు.

## అన్యాక్రాంతమైన భూముల వివరాలను సేకరిస్తాం



నెల్లూరు, జూన్ 18, ప్రభాతవార్త – వైద్యం దేవాలయ భూములు, ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు అన్యాక్రాంతమైన భూములు వివరాలు సేకరిస్తామని దేవాదాయ శాఖ ప్రక్షాళనతో హిందూ ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఆలయాల పూర్వవైభవానికి కృషి చేస్తామని, రాష్ట్రంలో అనేక శతాబ్దాల చరిత్ర గల ఆలయాలు ఎన్నో ఉన్నాయని, వీటి అభివృద్ధి పునర్నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. ప్రధాన ఆలయాలను మరింత పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేవాదాయ శాఖలో ప్రక్షాళన చేపట్టి సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి చెప్పారు. అనేక ఆలయాలకు ఎన్నో వందల ఎకరాల్లో భూములు, ఆస్తులు ఉన్నా ఆలయాలు అభివృద్ధికి నోచుకోకుండా ఉండిపోయాయని ఇలాంటి ఆలయాలను గుర్తించి దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. అనేక దేవాలయాల భూములు, ఆస్తులను ఇతరుల అన్యాక్రాంతంచేసి కబ్జాలకు పాల్పడి ఉన్నారని, వీటిని గుర్తించి అధికారులతో సమీక్షించి చట్టప్రకార ముందుకెళ్తామన్నారు. భవిష్యత్‌లో ఆలయాలను అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక భావనను పెంపొందించి హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

## రైతు భరోసా 17వ విడత నిధులు విడుదల

ఏ రైతు భరోసా 17వ విడత కింద ఉలవపాడు మండలంలో 5428 మందికి రూ.10,856,000 నిధులను నేరుగా రైతుల ఖాతాలకు జమ కానున్నాయని ఎంపీడీఓ ఎన్.విజయ తెలిపారు.

## డాక్టర్స్‌డేకు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి



**కావలి, జూన్ 18 ప్రభాతవార్త** డాక్టర్స్‌డేను పురస్కరించుకొని జులై 1వ తేది కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఐయంఏ అధ్యక్షులు డాక్టర్ కామంచి సుబ్బారావు తెలిపారు. కావలి రవి నర్సింగ్ హోమ్‌లో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం ఐయంఏ, రెడ్‌క్రాస్, యుటిఎఫ్, పలు స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ కామంచి మాట్లాడారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయసు వున్న వారు రక్తదానం చేయవచ్చునన్నారు. షుగర్ వ్యాధి వుంటే రక్తదానం చేయకూడదన్నారు. బిపి కంట్రోల్‌లో వున్న వారు రక్తదానం చేయవచ్చన్నారు. కమ్యూనికల్ వ్యాధులు, వైరల్ ఫీవర్స్ వున్న వారు రక్తదానం చేయకూడదన్నారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను త్వరలో విడుదల చేయడం జరుగుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ నళినిపద్మలు తెలిపారు. ఈ సమావేశంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, జిల్లా కార్యదర్శి వేములపాటి మాధవ, రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీదేవి, జిల్లా కార్యదర్శి బెల్లంకొండ మాధవ, కావలి రోటరీ అధ్యక్షురాలు స్వర్ణలత, జెవివి నేతలు, మొగల్ సలీంబేగ్, తదితర స్వచ్ఛంద సంస్థల నేతలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,బీద రవిచంద్రలను కలిసిన చంద్రా మధుసూధన్‌రావు



**వరికుంటపాడు,జూన్ 18,ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలలో అపూర్వ విజయాన్ని అందుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర లను వరికుంటపాడు మండల అధ్యక్షులు చంద్రా మధుసూధన్‌రావు,మండల తెలుగుయువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువ,పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ నెల్లూరు ఎంపి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవడం,వరికుంటపాడు మండలం నుండి సైతం అత్యధిక మెజారిటీ రావడం ఆనందంగా ఉందన్నారు.మండల రాజకీయాలపై చర్చించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం లో తన దైన పాత్ర వహించిన బీద రవిచంద్ర ను కలిసి వారు అభినందించారు.ఈ కార్యక్రమములో దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీద రవిచంద్రను కలిసిన సింహాద్రి దంపతులు



**బిట్రగుంట, జూన్ 18 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాలెంకు చెందిన భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు, ముంగమూరు ఆదరణ కేంద్రం నిర్వాహకులు కె.సింహాద్రిరావు, భవాని దంపతులు మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను కలిశారు. గతంలో టిడిపి వున్నవారు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు వైసిపిలో చేరగానే ఆయన వెంట వారు వైసిపి కండువ కప్పుకున్నారు. అయితే పార్టీ కార్యక్రమాలకు దూరంగా వున్న వీరు టిడిపి జాతీ య ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను కలిసి బొకె ఇచ్చి అభినందనలతో ముంచెత్తడంతో పార్టీ ఫిరాయించినట్లు తెలుస్తోంది.

## కోనలో హుండీ లెక్కింపు ద్వారా శ్రీవారికి రూ. 86,46,905 రాబడి



పెంచలకోన(రాపూరు),జూన్18 పభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా రూ. 86,46,905 రాబడి వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ విజయ సాగర్ బాబు తెలిపారు. మే 15 2024 నుండి జూన్ 18 2024 వరకు 35 రోజులకు గాను స్వామి వారికి హుండీలో సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించగా ఈ రాబడి వచ్చినట్లు తెలిపారు. అంతే కాకా మిక్సిడ్ బంగారుఆభరణాలు000. 130.000 గ్రాములు, మిక్సిడ్ వెండి ఆభరణాలు కేజి 003.700.000గ్రాములు, విదేశికరెన్సీ కువైట్ దినార్లు 10 దినార్లు 2, 5 దినార్‌లు 1, 1/2 దినార్‌లు 1, 1/4 దినార్‌లు 3,యూఎస్ 5 డాలర్లు4 వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమం పర్యవేక్షణాధికారి నెల్లూరు రాజరాజేశ్వరీ అమ్మవారి ఆలయం సహయ కమీషనర్ జోల్లు వెంకటసుబ్బయ్య,, ఇనస్పెక్టర్ యం.సుధీర్,లు పర్యవేక్షించగా, ఎపిజిబి సిబ్బంది, ఆలయ ప్రధాన అర్చకులు, కోన అవుట్ పోస్ట్ సిబ్బంది, ఎస్‌బిఐ విశ్రాంత ఉద్యోగలు, పాల్గొన్నారు.

## మంత్రి ఆనంకు జూపల్లి శుభాకాంక్షలు



**వింజమూరు,జూన్18,ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిని సంతపేట లోని మంత్రి నివాసంలో వింజమూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు జూపల్లి రాజారావ్ మంత్రిని మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి యువ నాయకులు భోజనపు ఆనంద్ తదిత రులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

**నెల్లూరు అర్బన్,జూన్18,ప్రభాతవార్త** జిల్లాలో రబీ వ్యవసాయ సీజన్‌కు సంబంధించిన నష్టాలను అంచనా వేసేందుకు బుధవారం కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనుంది.కేంద్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ సందీప్‌శర్మ నేతృత్వంలో మన్ను జి.ఉపాధ్యాయ్,మదన్ మోహన్ మౌర్య జిల్లాలో పర్యటించను న్నారు. బుధవారం ఉదయం 10గంటలకు కలెక్టరేట్లోని శంకరన్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర బృంద సభ్యులు పాల్గొంటారు.11:30గంటలకు వర్షాభావ పరిస్థితుల వల్ల కలిగిన నష్టాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ సందర్శిస్తారు.కరువు నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిలాల్ల అధికారులు బృంద సభ్యులకు వివరిస్తారు.మధ్యాహ్నం భోజనం అనంతరం 1:30గంటలకు నెల్లూరు నుండి బయలుదేరి కలిగిరి మండలం గంగిరెడ్డిపాలెం చేరుకుని రైతులతో ముఖాముఖిగా మాట్లాడతారు.అనంతరం తెల్లపాడు గ్రామం చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులతో మాట్లాడతారు.సాయంత్రం 5గంటలకు తెల్లపాడు నుండి కొండాపురం మండలం గొట్టి గుండాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులతో మాట్లాడతారు.అనంతరం గొట్టి గుండాల నుండి ప్రకాశం జిల్లా ఒంగోలుకు చేరుకుంటారు.

## హంసవాహనంపైన ఆత్మరామస్వామి వారు



**సంగం జూన్ 18 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు హంసవాహనపైన భక్తులకు దర్శనమిచ్చా రు .స్వామి వారిని సుగంధపరిమళ పుష్పలాతో అలంకరించారు. ఉభయకర్తలుగా చీపినాపి నరసయ్య బ్రదర్స్, దేగల వెంకయ్య, కీర్తిశేషులు కొండూరు దిరిశాలయ్య అండ్ సన్స్, సబ్బుచలమయ్య, సబ్బుగోపి, కీర్తిశేషులు మావిళ్ళ శ్రీనివాసులు బ్రదర్స్, పంది చెంచురామయ్య వ్యవహారించారు. భక్తులు గ్రామోత్సవంలో స్వామి వారిని దర్శిం చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చిన్నారి సహస్త్ర పై ఆత్యాచారా,హత్య కిపాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి




**నెల్లూరు,జూన్18 ప్రభాతవార్త–విద్య** అభం, శుభం తెలియని ఆరేళ్ల చిన్నారి సహస్త్ర పై ఆత్యాచారం చేసి అనంతరం గోంతు నులిమి హత్యాచారానికి పాల్పడిన నింధితులను కఠినంగా శిక్షించాలని ఎఐవైఎఫ్ శాక ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ఆందోళణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా లు మాట్లాడుతు తెలంగాణా రాష్ట్రం కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన దంపతులు రైస్ మిల్లులో పనిచేస్తుసూ జీవనం సాగిస్తున్నారని, ఇంటి బయట నిదిరిస్తున్న వారి పాప సహస్రపై ఆదే ప్రాంతంలోని మరో రైస్ మిల్లు లో పనిచేసు_న్న బీహార్‌కు చెందిన నిందితుడు ఆత్యాచారానికి పాల్పడాద్దని, అనం తరం ఆ చిన్నారని గోంతు నులిమి హత్య చేశారన్నారు. కఠినమైన శిక్షలు ఉన్నా ఇటువంటి నిందితులు ఆఘాయిత్యాలకు పాల్పడటం సిగుగచేటన్నారు. వెంటనే భాదిత కుటుంబానికి తెలంగాణా ప్రభుత్వం రూ.25లక్షల నష్టపరిహారాన్ని అందిచాలని, నిందిదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సానవాజ్,బాష, రియాజ్, సుల్తాన్, ఖాజా, షబ్బీర్ ,వెంకేటశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు,

## వేమిరెడ్డి దంపతులను కలిసిన జూపల్లి



వింజమూరు,జూన్18,ప్రభాతవార్త : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని వింజమూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు , టిడిపి నాయకుడు జూపల్లి రాజారావ్ మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌సిఐ డైరెకర్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, రసూల్, భోజనపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారూ.....ఉదయగిరి సమస్యలు మీరైనా తీర్చండి



**ఉదయగిరి,జూన్18,ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని కేంద్ర మండలమైన ఉదయగిరిది జిల్లాలోనే ప్రత్యేకమైన స్థానం.ఒకప్పుడు వైసీపీ పార్టీకి కంచుకోటగా ఉన్న ఉదయగిరి నియోజకవర్గం నేడు తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా కాకర్ల సురేష్ మొదటి ప్రయత్నంలోనే బలమైన ప్రత్యర్థులను ఎదుర్కొని ఉదయగిరి దుర్గం మీద తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించా డు.సమస్యల ను అధిగమించగలిగిన నాయకుడిగా ఇప్పటికే తనను తాను నిరూపించుకుని ఎమ్మెల్యేగా నిలిచిన కాకర్ల సురేష్‌కు ఉదయగిరి నియోజకవర్గం సమస్యలతో స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉంది. నాలుగు జిల్లాలతో సరిహద్దులను కలిగి ఉన్న ఉదయగిరి నియోజకవర్గం భౌగోళికంగాను,వివిధ రకాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది.మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం వ్యవసాయ అధారిత ప్రాంతం ముఖ్యంగా ఇక్కడ రైతులకు తాగునీరు ప్రజలకు తాగునీరు ఇప్పటికి తీరని కష్టాలే. .చదువుకున్న యువత పుష్కలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో సరైన ఉపాధి అవకాశాలు లేక వలస బాట పడుతున్న వైనం రాజకీయ నేతలకు ఎరుకే.గత ప్రభుత్వాల పాలన గురించి మాట్లాడుకోవడం కన్నా ఇప్పుడు కొత్తగా వచ్చిన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముందు అనేక సవాలు ఎదురుచూస్తున్నాయి.ముఖ్యంగా నందవరం నుండి ఉదయగిరి వరకు రోడ్డు సమస్య కలిగిరి నుండి సంఘం వరకు రోడ్డు సమస్య,వింజమూరు నుండి నెల్లూరు పాలెం వరకు రోడ్డు సమస్య ఆయన ముందున్న ప్రధాన ఆటంకాలు,అంతే కాకుండా ఉదయగిరి నియోజకవర్గంలోని రైతన్నలకు సాగునీరు లేక పంటలు పండక ఎంతోమంది రైతులు వలస వెళ్లి పట్టణాల్లో వాచ్మెన్ లాగా ఉద్యోగాలు చేస్తూ రాజుగా బతికిన రైతు కొందరి ముందు వాచ్మెన్‌గా ఉంటూ బానిసలాగా బతుకుతున్నారు.ఓటుకు ముందు ప్రజలకు ఆశ చూపి తర్వాత ఈ విషయాన్ని పట్టించుకోవడం పరిపాట.కానీ కాకర్ల సురేష్‌మీద ఎన్నో ఆశలు,ఎంతో నమ్మకం పెట్టుకున్న ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఇప్పటికైనా తమ ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.ఉదయగిరిలో ముఖ్యంగా వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ తీరు అత్యంత దుర్గంధభరితంగా మారుతుంది.చికెన్ వ్యాపారస్తులు ఆరుబయట రోడ్డుకు ఇరువైపులా వినియోగించడం వలన ట్రాఫిక్ సమస్యలు అపరిశుభ్రత సమస్యలను ఇక్కడి ప్రజలు ఎదురుకుంటున్నారు.పంచాయతీశాఖ నిర్మించిన బస్టాండ్ సెంటర్‌లో గల బస్‌షెల్టర్‌సరైన నిర్వహక లేని నిరుపయోగంగా మారడంతోపాటు అశాంగిక కార్యకలాపాలకు అనుకూలంగా మారి అపరిశుభ్రంగా మారింది.ఈ బస్‌షెల్టర్‌ను ఆర్టీసీ డిపో వారి ఆధ్వర్యంలో నిర్వహణచేయగలిగితే ప్రయాణీకుల కష్టాలు,ట్రాఫిక్ కష్టాలు తొలగి పోతాయని ప్రజల ఆలోచన.మరో అతి భయంకరమైన సమస్య భూరెవెన్యూ సమస్య,ఉదయగిరి మండలంలో దాదాపు 600ఎకరాలు కేవలం ఇద్దరు,ముగ్గురు చేతుల్లోనే ఉంది.తమకు నచ్చిన అధికారులకు ఉపాధ్యాయులకు ప్రభుత్వఉద్యోగులకు లక్షల్లో కట్టబెట్టి బినామీల పేర్లతో వందల ఎకరాలను కాజేసిన రాబందులు నేటికి రాజకీయ పలుకుబడితో తమక బంద హస్తాలలో భూమిని అంటిపెట్టుకుని అధికా రులకు సైతం పెను సవాళ్లను విసురుతున్నారు.ఎలాంటి రాజకీయ నేపధ్యం లేని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణం ఎన్నో సమస్యలతో ఉదయగిరి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉంది.ఉదయగిరి మండలంలోని చుట్టు పక్కల గ్రామాల్లో డయాల్సిస్ పేషెంట్లు అధికంగా ఉండటం ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ పరికరం మంజూరు అయినా ఇప్పటికి ప్రజలకు అందుబాటులో లేకపోవడం పాలకుల అలసత్వానికి నిలువెత్తు నిదర్శనం.హాస్పిటల్ చైర్మన్‌గా ,అసిస్టెంట్ చైర్మన్‌గా నూతన బాధ్యలు తీసుకున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆరోగ్య,భూముల సమస్యలను రూపుమాపగలిగితే రాబోయే రోజుల్లో పార్టీలకు అతీతంగా ఉదయగిరి ప్రజలు అతనికి గుండెల్లో గుడి కడతారనడంలో ఎలాంటి సందేహం లేదు.కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో రకాల సేవలు చేసి తెలుగుదేశం పార్టీలో ఉద్దండులను కాదని అధినాయకత్వంలో నమ్మకాన్ని కల్పించుకుని టికెట్టు సంపాదించిన ప్రజలను తనవైపుకు తిప్పుకుని ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా అత్యధిక మెజార్టీతో ప్రజల ప్రేమాభిమానాలతో శాసన సభ్యుడిగా ఎన్నికైయ్యారు.శాసన సభ్యుడిగా ఎన్నికవ్వడం నాణేనికి ఒకవైపు మాత్రమే.నాణేనికి మరోకవైపు ఎన్నో సమస్యలతో ఉదయగిరి నియోజకవర్గం ఉంది.సమస్యలను తన అభివృద్ధి ప్రణాళికలతో అధిగమించి నాణ్యం చెల్లుబాటు అయ్యే విధంగా తన పాలన మార్పును చూపించి రాబోయే కాలంలో మరొకరికి అవకాశం లేకుండా మంచిపాలన అందించగల రాజకీయ సమర్థుడుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేరు ఉదయగిరి చరిత్రలో చిరస్థాయిలో నిలవాలని ప్రజలు ఆకాంక్ష.